ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

10.08.2024 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కేరళలో కొండచరియలు విరిగిపడి అతలాకుతలమైన వాయనాడ్ జిల్లాను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ మద్యాహ్నం సందర్శించారు.
2. కోర్ బ్యాంకింగ్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంకులను కోరారు.
3. గాజాలో ఈరోజు జరగిన ఇజ్రాయిల్ వైమానిక దాడిలో 93 మంది పాలస్తీనియన్లు మరణించారు.
4. ఒలింపిక్స్ లో అద్భుతంగా ఆడి దేశానికి కాంస్య పతకం సాధించి పెట్టిన హాకీ జట్టును కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ సత్కరించారు.

----

**DAY PM-KERALA VISIT**

కేరళలోని కొండచరియలు విరిగిపడి అతలాకుతలం అయిన వాయనాడ్ జిల్లాను ప్రధాన నరేంద్ర మోదీ ఈ మద్యాహ్నం సందర్శించారు. ప్రధాన మంత్రి జిల్లాలోని కొండచరియల బాధితులు ఉన్న సెయింట్ జోసెఫ్ పాఠశాలలోని పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులను పరామర్శించారు. అనంతరం జిల్లాలోని మెప్పడి ప్రాంతంలోని WIMS ఆసుపత్రిని సందర్శించి అక్కడ కోలుకుంటున్న బాధితులను కూడా పరామర్శించారు. అంతకుముందు ప్రధాన మంత్రి

కాలినడకన తీవ్రంగా దెబ్బతిన్న చూరల్ మాలా, ముండక్కై ప్రాంతాలలో కూడా పర్యటించారు. గవర్నర్ ఆరిఫ్ మెహ్మద్ ఖాన్, ముఖ్యమంత్రి పినరై విజయన్, కేంద్ర పర్యాటక పెట్రోలియం సహజ వాయు శాఖ సహాయమంత్రి సురేష్ గోపీ తదితరులు ప్రధాన మంత్రి వెంట ఉన్నారు.

**(NSD)**

## FM-RBI CBD MEETING:

బ్యాంకులు కోర్ బ్యాంకింగ్ పై దృష్టి పెట్టాలని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. కొత్త ఢిల్లీలో ఈ రోజు రిజర్వ్ బ్యాంక్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశం అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ డిపాజిట్ల సేకరణ, రుణాల వితరణ వ్యవహారాలను బ్యాంకులు ప్రాధాన్య క్రమంలో కొనసాగించాలని నిర్మలా సీతారామన్ సూచించారు. సమావేశంలో పాల్గొన్న రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తి కాంత దాస్ మాట్లాడుతూ రుణాలకు, డిపాజిట్లకు వడ్డీ రేట్లను బ్యాంకులు తామే నిర్ణయించుకోవచ్చని, నియంత్రణ తొలగిస్తున్నామని చెప్పారు. బ్యాంకింగ్ క్రమబద్ధీకరణ, సవరణల కోసం ఎప్పటినుంచో ఎదురుచూస్తున్నారని ఆర్థిక మంత్రి తెలిపారు. సవరణల్లో కొన్ని సహకార బ్యాంకింగ్ రంగానికి సంబంధించినవి కూడా కొన్ని ఉన్నాయన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి కూడా సమావేశంలో పాల్గొన్నారు.

**(NSD)**

## DAY JAISHANKAR MALDIVES

విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్ జయశంకర్ మాల్దీవ్స్ దేశానికీ మూడు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా ఆ దేశ అధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ మొయిజ్జుతో సమావేశం అయ్యారు. అనంతరం, ఇరుదేశాల ప్రజల ప్రయోజనం కోసం మాల్దీవులతో బంధాన్ని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నామని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ఆయన

లియజేశారు. అనంతరం మాల్దీవ్స్ ద్వీప రక్షణ మంత్రి మహమ్మద్ ఘుస్సన్ మౌమూన్ తో జరిగిన సమావేశంలో పాల్గొని రక్షణ-భద్రతలలో సహకారం , సముద్ర భద్రతలో ఉమ్మడి సహకారం, ఇరుదేశాలు మధ్య శాంతినీ స్థిరత్వాన్ని పెంపొందించడం వంటి విషయాలపై చర్చించారు. జయశంకర్ మాల్దీవ్స్ ఆర్థిక అభివృద్ధి , వాణిజ్య మంత్రిని , ఆర్థిక మంత్రిని , మాల్దీవులు మానిటరి అథారిటీ గవర్నర్ ను కలిశారు. అనంతరం డాక్టర్ జయశంకర్ మాల్దీవులలోని 28 ద్వీపాలలో నీరు, పారిశుధ్యం లకు సంబంధించిన ప్రాజెక్టులను వర్చువల్ గా ప్రారంభించారు.

**(NSD)**

**DAY FOREIGN SECY NEPAL**

భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తమై నేపాల్ విదేశాంగ కార్యదర్శి ఎం ఎస్ శివ లంశాల్ ఆహ్వానం మేరకు రేపు నేపాల్ నేపాల్ పర్యటించనున్నారు. ఇరు దేశాల మధ్య ఎంతో కాలంగా జరుగుతున్న ఉన్నత స్థాయి సమావేశాలను కొనసాగించడం కోసం ఈ పర్యటన జరుగుతోంది. భారత్- నేపాల్ దేశాల మధ్య సత్సంబంధాలు ఎంతో కాలంగా నెలకొని ఉండటంతో పాటు , ద్వైపాక్షిక సహకారం నెలకొని ఉంది. గడిచిన సంవత్సరాలలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశాల వల్ల ఆ సహకారం మరింత పెరిగింది. భారత ప్రభుత్వం సహకారంతో నేపాల్ లో మౌలిక సదుపాయాల అభివృద్ధి జరగడంతోపాటు, కనెక్టివిటీ ప్రాజెక్టులు పూర్తయి కొత్త ప్రాజెక్టులను చేపడుతోంది. ఈ పర్యటనతో భారత్ -నేపాల్ ల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయి.

**(NSD)**

**PM-CROPS:**

వాతావరణ పరిస్థితులను తట్టుకొని పోషక విలువలతో పాటూ అధిక దిగుబడినిచ్చే 109 రకాలైన పంటలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రేపు ఢిల్లీలో ఆవిష్కరిస్తారు. రైతులు, శాస్త్రవేత్తలతో కూడా ప్రధాన మంత్రి ముచ్చటిస్తారు. 61 పంటలు, 34 క్షేత్ర రకాలు, 27 ఉద్యాన

పంటలను ప్రధాని విడుదల చేస్తారు.  క్షేత్ర రకాలలో తృణ ధాన్య విత్తనాలు, ఉద్యాన పంటల్లో పళ్లు, కూరగాయలు, ప్లాంటేషన్ మొక్కలు, దుంపలు, సుగంధ ద్రవ్యాలు, పూలు, ఔషధ మొక్కలు ఉన్నాయి.

**(NSD)**

**J&K TERRORISTS**

జమ్మూ  కాశ్మీర్  కతువా జిల్లా ప్రాంతాలలో చొరబడిన నలుగురు తీవ్రవాదుల ఊహాచిత్రాలను కతువా పోలీసులు విడుదల చేశారు. వీరి గురించి సమాచారం ఇచ్చిన వారికి ఒక్కొక్క తీవ్రవాదిపై  5  లక్షల రూపాయల చొప్పున పోలీసులు నగదు బహుమతి ప్రకటించారని ఆకాశవాణి జమ్ము ప్రతినిధి తెలియజేశారు. కతువ జిల్లాలోని మల్హార్ బన్నీ సీయోజ్ ధర్ ప్రాంతాలలో ఈ తీవ్రవాదులు చివరిసారి కనిపించారు. వీరి గురించి విశ్వసనీయ సమాచారం అందించిన వారికి కూడా బహుమతి అందిస్తామని  ,  వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పోలీస్ శాఖ ప్రతినిధి తెలియజేశారు. ఈ సంవత్సరం జులై  8న కతువాలోని బద్ నోట ప్రాంతంలో జరిగిన తీవ్రవాదుల దాడిలో నలుగురు ఆర్మీ సైనికులు మరణించగా ఆరుగురు గాయపడ్డారు. ఇదిలా ఉండగా   జమ్ములోని వివిధ ప్రాంతాలలో గత మూడు నెలల లో తీవ్రవాద దాడులు ఎక్కువగా జరగడంతో అనేకమంది భద్రతా సిబ్బంది మరణించారు. కొందరు గాయపడ్డారు. జమ్ములోని కొన్ని ప్రాంతాలలో తీవ్రవాద దాడులు పెరిగిన నేపథ్యంలో జమ్మూ కాశ్మీర్ పోలీసులు, CRPF, ఇతర ఏజెన్సీలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి.

**(NSD)**

**PM - LION DAY**

ప్రపంచ సింహాల దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోది  ,  సింహాల పరిరక్షణ , భద్రత కోసం పని చేస్తున్న వారిని అభినందించారు. గుజరాత్ లోని గిర్ అడవులలో  సింహాల

సంఖ్య గణనీయంగా పెరిగిందని, ఇది సానుకూల అభివృద్ధి అని సామాజిక మాధ్యమ పోస్టులో ప్రధానమంత్రి తెలియజేశారు.

వన్యప్రాణుల ప్రేమికులందరూ గిర్ జాతీయ పార్కును సందర్శించి, అక్కడ ఉన్న సింహాలను సందర్శించి వాటి పరిరక్షణకు ఎటువంటి చర్యలను తీసుకుంటున్నారో ప్రత్యక్షంగా చూడాలని నరేంద్ర మోది ఆహ్వానించారు.

**(NSD)**

## ISRAEL HAMAS

గాజాలో ఈరోజు జరిగిన ఇజ్రాయిల్ వైమానిక దాడిలో 93 మంది మరణించారు. వీరందరు పాఠశాలలో, మసీదులో ఆశ్రయం పొందుతున్న నిరాశ్రయులైన పాలిసీనియన్లు అని గాజా పౌర రక్షణ సంస్థ తెలిపింది. తూర్పు గాజాలోని అల్తాభి మసీదులో ఈ ఉదయం ప్రార్థనలు చేస్తున్న సమయంలో ఈ దాడి జరిగిందని గాజా పౌర రక్షణ సంస్థ తెలియజేసింది. ఈ దాడిని ఇజ్రాయిల్ నిర్ధారిస్తూ, తీవ్రవాద సంస్థ హమాస్ ఆ ప్రాంతంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నదని, ఒక పాఠశాల ను అదే భవనంలో మసీదు గా కూడా ఉపయోగిస్తున్నారని తెలియచేసింది. మరణించిన వారిలో 90 మృతదేహాలను గుర్తించామని గాజా పౌర రక్షణ సంస్థ ప్రతినిధి మహమ్మద్ బసల్ తెలియజేశారు.

**(NSD)**

## BRAZIL CRASH

బ్రెజిల్ లోని sao Paulo లో జరిగిన విమాన ప్రమాదంలో 57 మంది ప్రయాణికులు , నలుగురు విమాన సిబ్బంది సహా మొత్తం 61 మంది మరణించారు. పరానాలోని కాస్కవిల్ నుంచి సావోలో కు ప్రయాణిస్తున్న సమయంలో విన్హేడు వద్ద ఈ ప్రమాదం జరిగింది. బ్రెజిల్ అధ్యక్షుడు luiz ఇనాకియో డి సిల్వా వృద్ధుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి

తెలియజేశారు. Sao Paulo రాష్ట్ర గవర్నర్ tarcisio gomes de freitas మూడు రోజులు సంతాప దినాలుగా ప్రకటించారు.

**(NSD)**

**SPORTS MINISTER-HOCKEY**

ప్యారిస్లో జరుగుతున్న 2024 ఒలింపిక్స్ లో భారత హాకీ జట్టు కాంస్యం పతకం గెలుచుకున్న సందర్భంగా న్యూఢిల్లీలో ఈరోజు కేంద్ర యువజన వ్యవహారాలు క్రీడల మంత్రి డాక్టర్ అన్సుఖ్ మాండవీయ భారత హాకీ జట్టును సత్కరించారు. జట్టు అంకితభావం , కృషి వల్ల ఈ గెలుపు సాధ్యమైందని మంత్రి అభినందించారు. హాకీ జట్టుతో సంభాషిస్తూ వారి ఘనతకు దేశమంతా ఎంతో ఆనందంతో ఉందని , అంకితభావం, పట్టుదల, కృషితో ఈ విజయం సాధ్యమైందని అన్నారు. ఈ విజయంతో ఎంతోమంది యువ అథ్లెట్లు వారి కలలను సాకారం చేసుకోవడానికి ప్రేరణ పొందారని మంత్రి అన్నారు.

**(NSD)**

**PKM :: LAXMI DP-I 10.08.2024**

**FUR REV DAY PM-KERALA VISIT**

Prime Minister Narendra Modi, who is on a visit to the landslide ravaged areas of Wayanad, reached Chooralmala, one of the areas badly hit by the massive landslide on the 30th of last month.

The Army had built a 190 ft Bailey Bridge at Chooralmala across river Iruvanipuzha, which facilitated the faster movement of heavy earth

moving equipment and army personnel to the landslide hit areas. The Prime Minister interacted with the army personnel and those involved in the rescue and relief works.

The Prime Minister is accompanied by Kerala Governor Arif Mohammed Khan, Chief Minister Pinarayi Vijayan and Minister of State for Petroleum and Natural Gas, Tourism Suresh Gopi among others.

From Chooralmala, he will proceed to the MIMS Hospital and a relief camp at the St Joseph School at Meppady and interact with the survivors.

Earlier, the Prime Minister conducted an aerial survey of the landslide hit areas of Punchirivattom, Mundakkai and Attamala areas on an IAF helicopter.

**<>Raj Mohan/Kochi/MAIL/1321 hrs.**

**PKM :: LAXMI DP-II 10.08.2024**

**DAY FOREIGN SECY NEPAL**

Foreign Secretary Shri Vikram Misri will be on an official visit to Nepal from 11-12 August 2024 at the invitation of the Foreign Secretary of Nepal, Ms Sewa Lamsal.

Foreign Secretary's upcoming visit continues the tradition of regular

high-level exchanges between the two countries. It reflects the priority India attaches to its relations with Nepal under its Neighborhood First policy.

India and Nepal share an age-old civilisational, cultural and people-to-people connection, and bilateral cooperation between the two countries has further strengthened in recent years with continued momentum in high-level exchanges and major infrastructure and connectivity projects in Nepal having been completed and new ones undertaken with Government of India's assistance. This visit of the Foreign Secretary will be an opportunity to advance INDIA-NEPAL bilateral ties further.

**<>Sweta Singh/Kathmandu/MAIL/1405 hrs.**

**PM-CROPS**:Prime Minister Narendra Modi will release 109 high-yielding, climate-resilient and bio fortified crop varieties in New Delhi tomorrow. Prime Minister will also interact with farmers and scientists. Prime Minister's Office, in a statement, informed 109 varieties to be released include 61 crops, comprising 34 field crops and 27 horticultural crops. Among field crops, seeds of various cereals, while horticultural crops to cover different varieties of fruits, vegetables, plantation crops, tubers, spices, flowers and medicinal plants. NSD-7

**PKM :: HC DP-I 10.08.2024**

**J&K-TERRORISTS**

In Jammu and Kashmir, the Kathua Police today released sketches of four terrorists who have been reportedly seen in several parts of the

district. Akashvani Jammu Correspondent reports that the police are offering a cash reward of rupees five lakh on each terrorist for actionable information. The terrorists whose sketches have been made public were last seen in dhoks of Malhar, Bani and Seojdhar in the higher reaches of the Kathua district. A police spokesperson said, anyone with credible information of the terrorists will also be suitably rewarded and the identity of informars will be kept strictly confidential. Notably four army soldiers were killed and six others injured in a terrorist attack in Badnota area of Kathua on 8th July this year. Besides, parts of Jammu region have also witnessed a surge in terror attacks in the last three months, which left several security personnel dead and injured. Since the rise in terror incidents in Jammu parts have been reported, J&K Police, Army, CRPF and other agencies have been put on alert and search operations have been intensified.<><>

**N. Gulshan Raina,**

**Jammu, MAIL, 1250 HRS**

**PKM DP-I 10.08.2024**

**PM-LION DAY**

On the occasion of World Lion Day today, Prime Minister Narendra Modi commended all individuals involved in lion conservation and protection work. In a social media post, the Prime Minister highlighted that India is home to a large Lion population in Gir in Gujarat. He noted that over the years, the number of lions has increased significantly, which is a positive development.

He mentioned that in February this year, the Union Cabinet approved the setting up of the International Big Cat Alliance, to bring together all the nations of the world where big cats reside. The Prime Minister said that this initiative seeks to build a holistic approach to boost sustainable development and also support community efforts in this regard. This endeavour is receiving an encouraging response globally.

Prime Minister Modi also extended an invitation to all wildlife lovers to visit Gir National Park to discover the majestic Asiatic Lions and witness the efforts undertaken to protect the Lions while experiencing the hospitality of the people of Gujarat.

**<><>ABHISHEK/PALLAVI/1338 HRS**

**GAURAV: MEENU EP-II 10.08.2024**

**ISRAEL-HAMAS**

At least 93 Palestinians were killed in an Israeli strike on a school and mosque in Gaza that was sheltering displaced people. According to the Gaza Civil Defense agency, the attack occurred while people were performing dawn prayers at the Al-Tabi'in compound in eastern Gaza City. Israel confirmed the strike, stating that Hamas was operating at the location. The building also served as a mosque. Gaza Civil Defense Spokesperson Mahmoud Basal said that they have recovered the bodies of at least 90 people who had been killed. The Israel Defense Forces (IDF) confirmed that the airstrike targeted Hamas terrorists within a command and control center located in the building.

**<><>NET/HLS/1656 HRS.**

**PKM DP-II 10.08.2024**

**BRAZIL CRASH**

In Brazil, 61 people have been killed in a plane crash in Sao Paulo. The ill fated plane was flying from Cascavel in Paraná to Sao Paulo city

when it came down in the town of Vinhedo. The twin-engine turboprop, was carrying 57 passengers and four crew. None of them has survived. The plane crashed in a residential area damaging one house. There is no report of any resident being hurt. Flight recorders had been retrieved.

Brazil's President, Luiz Inácio Lula da Silva has expressed condolences to the families and friends of the victims. Sao Paulo's state Governor, Tarcísio Gomes de Freitas has declared three days of mourning.

**<<<>>> TRIPTI/ NET/ 1200**

**PKM DP-I 10.08.2024**

**SPORTS MINISTER-HOCKEY**

Union Minister of Youth Affairs and Sports Dr. Mansukh Mandaviya has felicitated the Indian Hockey Team for their remarkable achievement in securing the bronze medal at the Paris 2024 Olympics in New Delhi today. Dr. Mandaviya commended the team’s dedication and hard work, noting that their outstanding performance on the global stage has filled the entire nation with pride.

Interacting with the team, Dr. Mandaviya said that the entire nation

is proud of their achievement and this victory is a testament to their perseverance, teamwork, and indomitable spirit. He said that the team has brought immense glory to India and have inspired millions of young athletes to pursue their dreams.

**<><>PALLAVI/1357 HRS**